GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శనివారం 01-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# బాధితులకు తక్షణ న్యాయం

## పెద్దవూర పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ....


## ఎస్పీ శరత్ చంద్ర పవార్

**మిర్యాలగూడ (క్రైమ్ మిర్రర్):**

మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని పెద్దవూర పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్) శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, రికార్డులు, స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, నేర నియంత్రణ పరిస్థితులపై ఆయన సమగ్రంగా సమీక్ష చేశారు. స్టేషన్‌కి చేరుకున్న ఎస్పీ పవార్ మొదటగా రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్‌అప్, ఎస్‌హెచ్‌ఓ గదిలను పరిశీలించారు. సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేసి, వాటి వినియోగంపై సూచనలు ఇచ్చారు. తదుపరి, ఎస్పీ స్టేషన్ క్రైమ్ రికార్డులు, జనరల్ రిజిస్టర్లు, ఇటీవల నమోదైన కేసులు పరిశీలించారు. దర్యాప్తు పనుల్లో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని సిబ్బందిని హెచ్చరించారు.




2లో



2లో

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో సమస్యలు

రోడ్లపై రయ్యు రయ్యుమంటూ దూసుకుపోతున్న వైనం

హత్నూర మండలంలో భారీగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు

# ఎఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడులో ఎఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను పాల్గొని పతాకాని ఆవిష్కరించారు.. ఎఐటియుసి మండల అధ్యక్షుడు దుబ్బ వెంకన్న,బెల్లం శివయ్య,కార్మికులు పాల్గొన్నారు.



# నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో సమస్యలు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 31:** హత్నూర మండలంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు ఒక పెద్ద సమస్యగా మారాయి. ఈ వాహనాలు పోలీసుల కళ్లుగప్పి రోడ్లపై రయ్యు రయ్యుమంటూ దూసుకుపోతున్నాయి. దీంతో రోడ్ల పై నడిచే వారు ఆ శబ్దాలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు పలుమార్లు సూచనలు చేసినా, వాహనదారులు వాటిని పట్టించుకోవడం లేదు. మండలంలోని ప్రధాన రోడ్లపై నెంబర్ ప్లేట్ లేని వాహనాలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. పోలీసులు అనేకసార్లు హెచ్చరికలు జారీ చేసినా, వాహనదారుల ప్రవర్తనలో మార్పు రావడం లేదు. చాలామంది వాహనాలను కొనుగోలు చేసిన తర్వాత సంవత్సరాల తరబడి రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా తమ ఇష్టానుసారం నడుపుతున్నారు. ముఖ్యంగా దౌల్తాబాద్ గ్రామంలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు ఎక్కువగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ వాహనాలు దొంగ వాహనాల లేక రిజిస్ట్రేషన్ చేయించుకోని వాహనాల అనేది తెలియాల్సి ఉంది. పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, లైసెన్స్, బండి పేపర్లు వంటివి తప్పనిసరిగా ఉండాలని పలుమార్లు సూచించారు. అయినప్పటికీ, వాహనదారుల పద్ధతి మారడం లేదు. నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనదారులు ఒక పెద్ద సమస్యగా మారారు. ఇది ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా, నేరాలకు కూడా దారితీయవచ్చు. ఈ సమస్యపై పోలీసు అధికారులు ఎంత గట్టిగా స్పందిస్తారో వేచి చూడాలి. నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఈ సమస్యను అదుపు చేయవచ్చు.




## బాధితులకు తక్షణ న్యాయం...

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ స్టేషన్‌కి వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలి. బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా చూడాలి, అని ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. అలాగే, ఆయన శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పెట్రోలింగ్ బలోపేతం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్లు 100 డయల్ కాల్స్‌కి వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు తమ పరిధిలోని గ్రామాలను ప్రతి రోజు సందర్శించి, నేర నియంత్రణ చర్యలు, రౌడీ షీటర్ల తనిఖీలు జరపాలని, ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. నేర నియంత్రణ కోసం పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు మరియు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి, జూదం, పిడియస్ బియ్యం అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి. గతంలో గంజాయి కేసులలో నిందితులుగా ఉన్న వారిపై కఠిన నిఘా ఉంచాలి, అని ఎస్పీ పవార్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, సిఐ శ్రీను నాయక్, పెద్దవూర ఎస్ఐ ప్రసాద్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వల్లభాయ్ పటేల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు, మీర్పేట్ బిజెపి ప్రధాన కార్యదర్శి ధ్యాసని తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నంది హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి హాజరై సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారు చేసిన సేవలను జ్ఞాపకం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వర్ధంతిలను అధికారంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణను నిజాం పాలన నుండి విముక్తి చేస్తూ తెలంగాణకి నిజమైన స్వాతంత్రం తీసుకొచ్చిన మహానీయుడని, ఉక్కుమనిషి అనే పేరు ఉన్న వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను పాఠ్యాంశాల్లో తెలియపరచాలని, యువత వల్లభాయ్ పటేల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అది మన అందరి బాధ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లిక్కి కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మన్నెం రవీందర్ రెడ్డి, దంతోజు ప్రభాకర్ చారి వల్లోజు బ్రహ్మచారి పాల్గొన్నారు.

## అఖండ భారతావనిని ఏకం చేసిన ఉక్కు మనిషి సర్దార్ : ఎస్సై ఇరుగు రవి కుమార్




మునుగోడులో రన్ ఫర్ యూనిటీ



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** స్వాతంత్ర ఉద్యమములో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు అని ఎస్సై ఇరుగు రవి కుమార్ అన్నారు.భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు మునుగోడులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్సై ఇరుగు రవి కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు..అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై ఇరుగు రవి కుమార్ మాట్లాడారు.. దేశ ప్రజలను ఐక్యత భావన వినిపించిన సర్దార్ పటేల్ ఆదర్శనియుడని అన్నారు.దేశాన్ని ఏకం చేయటంలో పటేల్ కీలకపాత్ర పోషించారు,అందుకే ఆయనను ఉక్కుమనిషిగా పిలుస్తారని గుర్తుకు తెచ్చారు. దేశానికి ఐక్యతను తెచ్చినందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కు గౌరవ సూచకంగా అతని జయంతి అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకుంటున్నారని తెలిపారు.. ప్రతి ఒక్కరూ యువత దేశం కోసం తమ సమయాన్ని కేటాయించాలనీ, దేశ ఐక్యత కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, యువత విద్యార్థులు, మండల ప్రజలు పాల్గొన్నారు.



## మత్స్యాద్రిలో వార్షిక బ్రహ్మోత్సవాలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోనీ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు వార్షిక బ్రహ్మోత్సవాలు తేది:31:10:2025 నుండి తేది: 05:11:2025 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు సహస్రనామ స్తోత్ర పారాయణం భగవదనుజ్ఞ,శ్రీ విశ్వక్సేన వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షాబంధనం,ఋత్విక్ వరణము,మృత్సంగ్రహణము, అంకురార్పణ, ధ్వజపట అధివాసము నివేదన తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి అర్చకులు ఇబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ

**చౌటుప్పల్. అక్టోబర్ 31. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో శుక్రవారం చౌటుప్పల్ పోలీస్ శాఖ సిఐ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్-2025 కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువకులకు 2-కే రన్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మన్మధ కుమార్, ఎస్ఐ యాదగిరి, ఎస్ఐ ఉపేందర్ రెడ్డి, ఎస్సై అజయ్ భార్గవ్, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.



# ఉచితంగా పశువైద్య శిబిరం....!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** మెట్టుపల్లి మండలం వేంపేట గ్రామంలోజాతీయ సేవా పథకం లో భాగంగా జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ మరియు పశువైద్య కళాశాల కోరుట్ల వారి అధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని, గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. ప్రకాష్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి. శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు మరియు అనారోగ్యం ఉన్న గేదెలు,గొర్రెలు, మేకల్లో పేడ పరీశీలన చేసి పశువులకు నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది. డాక్టర్ ప్రకాష్, డా. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆవులు, గేదెలు, 4 నెలల పైబడిన దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, టీకాలు వేయడం ద్వారా పశువులకు వ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది మరియు వాటి ఉత్పాదకతలో కూడా మెరుగుదల కలుగుతుందని అలాగే రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమ%శీ%లో మెట్టుపల్లి మండల పశు వైద్యాధికారి డా.కె మనీషా పటేల్, ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఎం.స్రవంతి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. గోపాల కృష్ణ డా. పి విశాల్ కుమార్ డా. ఆర్. సురేష్ డా పి. మల్లేష్.. డా. వి రవికాంత్ పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య,రవి గంగాధర్, ఆఫీస్ సబర్డినేట్ దిలీప్, చిరంజన్, మోహన్ గ్రామస్తులు, పాడిరైతులు శంకర్, శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు. తదనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవంలో భాగంగా వెటర్నరీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వెటర్నరీ అధికారులు, విద్యార్థులు, మండల బ్లాక్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్



**చౌటుప్పల్.అక్టోబర్ 31. క్రైమ్ మిర్రర్ :** మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనములో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బువెంకటయ్య మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని, బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు బ్యాంకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని అన్నారు. దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, రాజీవ్ స్మారక ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, రాజీవ్ స్మారక ఆర్గనైజర్ సెక్రటరీ నల్ల నరసింహ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బోయ వెంకట్, ఓ బి సి పట్టణ అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్,ఐ ఎన్ టియుసి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమల్ల సత్తయ్య గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సుర్కంటి బాలకృష్ణ రెడ్డి, మాజీ శాదిఖాన చైర్మన్ మహమ్మద్ ఎజాజ్ భాయ్, చౌటుప్పల్ మున్సిపల్ ఉపాధ్యక్షుడు మాదిని గోపాల్,జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్దగొని రమేష్ గౌడ్, ఐ ఎన్ టియుసి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, ఐఎన్టియుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊదరి యాదయ్య, 20 వార్డు అధ్యక్షులు ఉడుగు వెంకటేష్ గౌడ్, నిమ్మల ప్రభాకర్, ఆదిమూల శంకర్, ఎన్ఎస్యుఐ చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు కానుగు మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య మాట్లాడుతూ స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేద ప్రజలకు అనేక సేవలు చేశారని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బత్తిని లింగయ్య బత్తిని సత్యనారాయణ పాలకూర్ల వెంకటేశం సహదేవ్ చిలుగురి సత్తిరెడ్డి కొండూరు భాస్కర్ సంజీవరెడ్డి మల్లేష్ మారగొని సురేష్ ఐటిపాముల పుష్ప ఎక్కలదేవి ప్రమీల బత్తిని నిర్మల తదితరులు పాల్గొన్నారు.





**నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 31 (క్రైమ్ మిర్రర్):** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని హనుమాన్ నాయక్ తండలో శుక్రవారం రోజు ఎంపీడీవో శ్రీధర్ ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. అదే తండాలో పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లును కూడా పరిశీలన చేశారు. బేస్మెంట్ వరకే ఉన్న ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపీడీవో శ్రీధర్ తొందరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరు పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



**నారాయణపేట ప్రతినిధి అక్టోబర్ 31 (క్రైమ్ మిర్రర్):** నారాయణపేట జిల్లా గుండుమల్ మండల పరిధిలోని కొమ్మూరు ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల రికార్డ్స్ పరిశీలించారు. మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి ఎంపీడీవో అక్కడే భోజనం చేశారు. విద్యార్థులను భోజనం ప్రతిరోజు ఏ విధంగా అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం:

ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్

**క్రైమ్, మిర్రర్, మల్కాజిగిరి:** భారత దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికీ చేసిన సేవలు మరువలేనివని మల్కాజిగిరి మాజీ కౌన్సిలర్లు ఎస్సార్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్,పి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నేరేడ్మెట్ క్రాస్ రోడ్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికీ చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. పేదప్రజల అభివృద్ధి కి ఆమె చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో చిర్రా రాజలింగం, పి యాది, ప్రవీణ్,జాన్సన్,రాఘవన్, ప్రభ, చెన్నారెడ్డి, మోహన్, నర్సింగ్ రావు, చార్లీ, యాప్రాల్ మహేష్, కృష్ణ, రాజేష్, సప్తగిరి కాలనీ కృష్ణ, అజయ్, పాస్టర్ రాజు,మనోజ్, డిమ్మి మహిళా నాయకురాలు సుధా నాయుడు,మల్లిక, కవిత,సుధా,లక్ష్మి, విజయలక్ష్మి, కోటేశ్వరి, శ్రీలత కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- నవంబర్ 02 లక్కారం సాన్ జాన్ పాఠశాలలో....
- మాజీ ఎంపిటిసి, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్.అక్టోబర్ 31. క్రైమ్ మిర్రర్:** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని సాన్ జాన్ పాఠశాలలో నవంబర్ 2వ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాలలో నివసించే ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపిటిసి, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నవంబర్ 2 ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. 50 సంవత్సరాల వయసు పైబడిన వారు విధిగా ఆధార్ కార్డుతో పాటు, మీ ఫోన్ నెంబర్,గతంలో మీరు వాడుతున్న మందుల చిట్టిని కూడా వెంట తీసుకుని వచ్చి వైద్యులను సంప్రదించాలని వారు తెలిపారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారన్నారు.

# ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్.అక్టోబర్ 31. క్రైమ్ మిర్రర్ :** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగల శంకరయ్య అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ముందు ఏఐటియుసి జెండాను సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగల శంకరయ్య ఆవిష్కరించి మాట్లాడుతూ... 1920 అక్టోబర్ 31వ ముంబైనగరంలో వెట్టి చాకిరి విముక్తి కోసం 18 గంటల పని దినానికి వ్యతిరేకంగా 8 గంటల పని దినం కావాలని ఆనాడు లాలాలజపతిరాయ్ లాల్, బహదూర్ శాస్త్రి, జవహర్లాల్ నెహ్రూ లు యూనియన్ ను ఆరోజు స్థాపించారన్నారు. గత పది సంవత్సరాలలో ఇండియా ప్రభుత్వంలో ఆనాడు స్థాపించుకున్న 44 లేబర్ కోడ్లను ఇప్పుడున్న పాలకవర్గం నాలుగు లేబర్ కోడ్ లుగా చేశారన్నారు. దానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, సిపిఐ మున్సిపల్ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఎస్సే రెహమాన్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు టంగుటూరు రాములు, కొక్కు సైదులు,యాదయ్య, ఈశ్వర్, ఎర్ర యాదయ్య, రోడ్డి నరసింహ, మంకులు బద్రి,యాదయ్య, కొండే స్వామి,రాచకొండ రాములు,స్వామి, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

- ఎండి,జహంగీర్
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిమాండ్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వెంటనే వీడాలని తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని అకాల వర్షానికి వలిగొండ మార్కెట్లో ధాన్యం కొట్టుకుపోయి నష్టపోయిన రైతులందరికీ వెంటనే ప్రభుత్వం ఆర్థిక సహకారం చేయాలని, గతంలో కౌలు రైతు తమ పంటలు అమ్ముకున్నప్పుడు భూయజమాని పాస్ పుస్తకాలు ఇస్తే సరిపోయేదని నేడు వారితో తమకు కౌలుకు ఇచ్చినట్లు ధ్రువీకరణ తీసుకురావాలనడం రైతుకు మరియు కౌలు రైతుకు మధ్యన తగాదాలు ఏర్పరచడమేనని వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని వలిగొండ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని సిపిఎం నాయకులతో కలిసి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నెల రోజులుగా మార్కెట్లో ధాన్యం పోస్తున్న అనేక గ్రామాల్లో నేటికీ కొనుగోల్లు ప్రాంబించక పోవడం,ప్రారంభించిన వాటిని వేగవంతం చేయకపోవడం వల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకలు ఎత్తే పరిస్థితి ఏర్పడ్డాయని వెంటనే ప్రభుత్వం దాన్యం కొనుగోల్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడవడంతోపాటు వలిగొండ మార్కెట్లో వరద నీరు పోవడానికి డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో పాటు ప్రహరీ గోడను కూల్చేయడం వల్ల అనేకమంది రైతుల ధాన్యం పక్కనే ఉన్న భీమ లింగం కాలువలోకి కొట్టుకుపోయిందని దీంతో రైతులకు లక్షలాది రూపాయల నష్టం వాటిలిందని స్థానిక ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ మండల స్థాయి అధికారులు పరిశీలన చేసి రైతులను ఆదుకునే చర్యలను చేపట్టలేదని ఇప్పటికైనా రైతాంగం పట్ల నిర్లక్ష్యం వీడి సుమారు 400 క్వింటాళ్ల ధాన్యం నష్టపోయిన రైతులు గంగదారి రాములు, భీమిడి మల్లారెడ్డి, సత్తిరెడ్డి,మైసొల్ల వెంకటేశం,మోటె రాములులని వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్కెట్లో తడిసి రంగు మారిన ధాన్యాన్నీ వెంటనే కొనుగోలు చేయాలని మండల స్థాయి అధికారులు ప్రభుత్వానికి తడిసి రంగు మారిన ధాన్యంపై నివేదిక ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం,మండల పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య,గూడూరు బుచ్చిరెడ్డి,పల్సం స్వామి,నానాచర్ల రమేష్,రైతులు గంగాధరి రాములు,మనుకుంట్ల సుశీల,పబ్బు కర్ణాకర్, మల్గ నరేష్అనూష, ఆవుల నరేష్,మోటే స్వాతి,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల మోసాలపై , కష్టజీవుల , కార్మికుల సమస్యల పరిష్కారకై ప్రజా సంస్కృతిని , కళారూపాలను విస్తృత పరుస్తాం...

- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జి. నాగయ్య



**భువనగిరి, అక్టోబర్ 31(క్రైమ్ మిర్రర్):** కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై , మనువాద సంస్కృతిపై , కష్టజీవుల , కార్మికుల సమస్యల పరిష్కారంకై ప్రజా సంస్కృతిని , ప్రజా కళలను విస్తృత పరుస్తామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు జి. నాగయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక రంగ కార్యకర్తల రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో నాగయ్య పాల్గొని మాట్లాడుతూ నాటి ప్రజా కళలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని కూలీ, భూమి, వివక్షత లాంటి సమస్యల పైన ప్రజలను కదిలించి పోరాటాల్లో ముందు నడిపినాయని అన్నారు. నేటి సమాజంలో నూతన ఆర్థిక విధానాలతో, సనాతన పద్ధతులతో పాలకులు, పెట్టుబడిదారులు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆ మోసాలపై ప్రజలు తిరుగుబాటు చేయకుండా సనాతన ధర్మం పేరుతో అణచివేస్తున్నారని, మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ విధానాలకు, పాలకుల మోసాలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించడానికి ప్రజా సంస్కృతిని, ప్రజా కలలను ముందుకు తీసుకపోయి పోరాడుతామని అందుకు వ్యవసాయ కూలీలు, కార్మికులు సంఘటితంగా ఐక్యంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర బాధ్యులు జి. రాములు మాట్లాడుతూ ప్రజా కలలు సంస్కృతి మానవుని దైనందిన జీవితంలో వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. నాటి సంస్కృతిని నేటి పాలకులు కలుషితం చేసి మూడ విశ్వాసాల వైపు ప్రజల్ని మళ్లిస్తున్నారని విమర్శించారు. అనేక దేశాలు చైతన్యవంతంతో నూతన టెక్నాలజీని ఉపయోగించుకొని అభివృద్ధి చెందుతుంటే నేటి పాలక బిజెపి దేశంలోని ప్రజలను మూడవ విశ్వాసల వైపు నెడుతున్నారని అన్నారు. ఈ సనాతన సంస్కృతికి ప్రత్యామ్నాయంగా ప్రజా సంస్కృతిని, ప్రజా సంస్కృతిని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ నవంబర్ 3, 4 తేదీలలో హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని ఈ క్లాసులకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రధానంగా రాష్ట్రంలో భూమి, కూలీ, ఉపాధి సమస్యలు పెద్ద ఎత్తున ఉన్నాయని వాటిపై చర్చించి నవంబర్, డిసెంబర్, జనవరి మాసాలలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో పోరాటాలను రూపొందించి ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ రామారావును కాంగ్రెస్ గుండాలు చంపడాన్ని సంఘం రాష్ట్ర కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి మృతికి అంగం రాష్ట్ర కమిటీ తరఫున సంతాపాన్ని తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, జిల్లాలకు సంబంధించిన పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, మల్లేశం, పాండు, ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# భారత ఐక్యత సంకల్పానికి సజీవ నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్

**సామాజిక కార్యకర్త చినుకని యువరాజు**



**చౌటుప్పల్. అక్టోబర్ 31. క్రైమ్ మిర్రర్ :** భారత ఐక్యత సంకల్పానికి సజీవ నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సామాజిక కార్యకర్త చినుకని యువరాజు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన శిక్షణ కేంద్రంలో సాహితి సిస్టమ్స్ ఆధ్వర్యంలో భారత తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శిక్షణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి గంజి శ్రీరాములు పూలమాల సమర్పించి ఘనంగా నివాళులార్పించారు. ఈ కార్యక్రమానికి సామజిక కార్యకర్త చినుకని యువరాజు పాల్గొని మాట్లాడుతూ.. రాజ్యాల విలీనంలో ఆయన చూపిన దౌత్య చతురత ధైర్యం దేశంపై ఉన్న నిస్వార్థ ప్రేమ కారణంగా ఆయనను భారత ఐక్యత శిల్పి అని ఉక్కుమనిషి అని స్మరిస్తారని తెలిపారు. భారత పరిపాలన సుపరిపాలన వ్యవస్థకు మూల స్తంభంగా ఉంటుందని అన్నారు. ఆయన చూపిన ఐక్యత, కర్తవ్య బోధ, ధైర్య సాహస మార్గంలో నడవడం ద్వారా నిజమైన దేశభక్తిని చూపగలరని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులచే జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కత్తుల జైపాల్, శిక్షణ కేంద్ర నిర్వాహకురాలు బోడ శ్వేత విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన జూనియర్ అసిస్టెంట్ దార్ల పుల్లయ్య.

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 31:** భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న దార్ల పుల్లయ్య శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు పదవి విరమణ పొందిన దార్ల పుల్లయ్య ని ఘనంగా సన్మానించారు. తహసీల్దార్ మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాలనుండి రెవిన్యూ శాఖలో ఉద్యోగం చేస్తూ అందరితో స్నేహ భావంతో ఉండే వ్యక్తి అని కొనియాడారు. ఆయన శేష జీవితం సంతోషం గా కుటుంబం తో గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి వినయ్ శీల ,గిరిధర్ నాగేంద్రప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ వరలక్ష్మి, మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# దండు మల్కాపురంలో యాదవుల సమావేశం

**పలు కమిటీలకు నూతన కార్యవర్గం ఎన్నిక**



**చౌటుప్పల్.అక్టోబర్ 31. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో యాదవ సంఘం సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గోపాలకృష్ణ గొర్రెల పెంపకదారుల సహకార సంఘం నూతన కార్యవర్గంతో పాటు, గ్రామంలో శ్రీమల్లికార్జున దేవస్థానం గుడి నిర్మాణం కొరకు నూతన కార్యవర్గాన్ని, త్వరలో నిర్వహించబోయే సదర్ ఉత్సవానికి నూతన కమిటీని ఎన్నుకున్నారు. శ్రీ గోపాలకృష్ణ గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షులుగా చింతల ఎల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా ఈద్దుల బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సాగర్ల వినయ్ యాదవ్, కోశాధికారిగా ఈద్దుల ఇంద్రసేన యాదవ్,కార్యవర్గ సభ్యులుగా బోయిని గోపాల్ యాదవ్,ఈద్దుల నరేష్ యాదవ్,గోపనగోని నాగేష్ యాదవ్ , గొలుసుల శ్రీశైలం యాదవ్, కసరగొని శివ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి గుడి నిర్మాణ నిర్వహణ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ఈద్దుల విజయ్ యాదవ్, ఉపాధ్యక్షులుగా బోయిని వెంకటేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా ఈద్దుల రాంప్రసాద్ యాదవ్, కోశాధికారిగా కొత్త మహేష్ యాదవ్,కార్యవర్గ సభ్యులుగా ఈద్దుల ఎర్రయ్య యాదవ్, గోపి లింగస్వామి యాదవ్, ఈద్దుల మురళి యాదవ్,ఈద్దుల గణేష్ యాదవ్,చింతల మల్లేష్ యాదవ్,మాసిన మల్లికార్జున్ యాదవ్ , బోయని రాము యాదవ్, ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా ఈద్దుల కేశవులు యాదవ్, నిర్వాహ కమిటీ సభ్యులుగా ఈద్దుల ఇంద్రసేనా యాదవ్,ఈద్దుల రంజిత్ యాదవ్,ఈద్దుల రాజేష్ యాదవ్,కసరగొని శివ యాదవ్,కొత్త మహేష్ యాదవ్,బోయిని రాము యాదవ్,ఈద్దుల నరేష్ యాదవ్,పెంబల్ల శ్రీకాంత్ యాదవ్,సాగర్ల వినయ్ యాదవ్,బోయిని హరీష్ యాదవ్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఈద్దుల సురేష్ యాదవ్,పెద్ద గొల్ల గోపి లక్ష్మయ్య యాదవ్, ఈద్దుల ఎర్రయ్య యాదవ్,గోపనగోని పర్వతాలు యాదవ్, ఈద్దుల ఆగయ్య యాదవ్, నార్లకొండ మాసయ్య యాదవ్,ఈద్దుల హరి ప్రసాద్ యాదవ్, బోయిని లింగస్వామి యాదవ్, ఈద్దుల వెంకటేశం యాదవ్,ఈద్దుల మస్తాన్ బాబు యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం:పోలీస్ కమిషనర్**



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ అక్టోబర్ 31 న్యూస్:** జాతీయ ఐక్యత దినోత్సవం “రన్ ఫర్ యూనిటీలో” భాగంగా దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అలాగే ప్రజలందరూ ఐక్యతగా, బందు భావన కలిగి ఉండాలని, ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ పరుగు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ముందుగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరుగు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. రామగుండంపోలీస్ కమీషనరేట్ నుండి రామగుండం మున్సిపల్ %ు% జంక్షన్ వరకు తిరిగి రామగుండంపోలీస్ కమీషనరేట్ గ్రౌండ్ వరకు పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏక్త బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అని మనమందరం ఐక్యతతో, స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి మరింత సాధిస్తుందని అన్నారు. రజాకార్లను విచిన్నం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఏకం చేసిన స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేల కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు రుణపడి ఉండాలని సినీ నటులు సాగర్ అన్నారు. పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని, అందుకు పోలీసుల సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని సిపి అంబర్ కిషోర్ ఝా తెలిపారు. యువత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి, సమైక్యతా భావం ప్రతి ఒక్కరికి చేరేలా తమ వంతు సహకారం అందించాలి అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్, సినీ నటుడు సాగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా నూతనకల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ‘రన్ ఫర్ యూనిటీ’ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొని దేశ ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ఐక్యత, ఏకత్వం, దేశభక్తి భావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. దేశంలో వివిధ మతాలు, భాషలు, కులాలు, ప్రాంతాలు, సంస్కృతులు కలిసికట్టుగా ఒకటిగా జీవించడం జాతీయ సమైక్యతకు నిదర్శనమని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో కానిస్టేబుల్ పవన్, కుమార్,జయరాం, శ్రీను




నాయక్,మనోజ్ సందీప్, వెంకటేశ్వర్లు, మహిళా కానిస్టేబుల్ కార్తిక త్రివేణి చంద్రిక పాల్గొన్నారు.

# భారతీయ సమైక్యత కోసం స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్‌బీ రూరల్ సీఐ ప్రతాప్ లింగం

**కోదాడ అక్టోబర్ 31 క్రైమ్ మిర్రర్ :** అక్టోబర్ 31వ తేదీ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిట్ ర్యాలీని గుడిబండ గ్రామము నుండి కాపుగల్లు క్రాస్ రోడ్డు వరకు పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం పాల్గొని రన్ ఫర్ యూనిట్ ర్యాలీని ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 31 వ తారీకు జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని ఆయన గుర్తు చేశారు ఈ సందర్భంగా శుక్రవారం రన్ ఫర్ యూనిట్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించు. కుంటున్నామని తెలిపారు నేటి యువతలో జాతీయ భావాలను దేశభక్తిని పెంపొందించుకునేందుకే జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు భారతదేశంలో దేశ ఐక్యత కోసం బలమైన స్ఫూర్తిని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇచ్చారని గుర్తు చేశారు అలాగే గుడిబండ




కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్ఐలు సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి , కోదాడ ఎస్సై పులి వెంకటేశ్వర్లు,ఈర్ల నర్సింహారెడ్డి (పెద్దబ్బాయి,) నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ చుక్కా బ్రహ్మం, పులి శ్రీను, శ్రీనివాసులు, ప్రసాదు, నాగరాజు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ సమైక్యత స్ఫూర్తి దాత సర్దార్ వల్లభాయ్ పటేల్

**కోదాడ అక్టోబర్ 31 క్రైమ్ మిర్రర్:**కోదాడ :గణతంత్ర భారత పునాదులను నిర్మించి తీర్చిదిద్దిన వ్యక్తులలో ఉక్కుమనిషి ఏకైక సమరయోధుడు డాక్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ అని తేజ పాఠశాల సెక్రటరీ సంతోష్ అన్నారు శుక్రవారం పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యత దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపా 1947 అనంతరం 560 పైగా సంస్థానాలను ఏకతాటిపై తెచ్చి ఒక రాజకీయ గొడగు కింద విలీనం చేశడని కొనియాడ. ఈ నిర్ణయాలే భారత ఉపఖండం విచ్చినం కాకుండా కాపాడింది. ఆయనే లేకపోతే జునాగడ్ ,హైదరాబాద్ ,జమ్మూకాశ్మీర్ అనిశ్చితిలోకి జారిపోయేవి.పటేల్ దేశ నిర్మాణంలో చిరస్మరణీయుడు ని గుర్తు చేశారు .కావున సర్దార్ స్ఫూర్తి వికసితభారత్ సమైక్యతే భారతీయ జీవనధర్మం అని పాఠశాలలో వక్తలు మాట్లాడాడు పటేల్ జయంతిని పురస్కరించుకొని స్థానిక తేజ టాలెంట్ స్కూల్లో సమైక్యతకు స్వరూపమైన సర్దార్ గురించి మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన కలిగించారు. దీనిలో భాగంగా



పాఠశాలలో వ్యాసరచన పోటీలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి యు అంజలి ,ద్వితీయ బహుమతి జి ప్రవళిక ,తృతీయ బహుమతి సిహెచ్ వర్షిని గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ సంతోష్, కుమార్ ప్రిన్సిపల్ సోమా నాయక్, ఇంచార్జ రామమూర్తి, రేణుకలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్: అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి

### పట్టణములు ఘనంగా రన్ ఫర్ యూనిట్ ర్యాలీ

**కోదాడ అక్టోబర్ 31 క్రైమ్ మిర్రర్:** ,కోదాడ: జాతీయ సమైక్యతకు పాటుపడిన మహోన్నత వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సూర్యా పేట అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ పోలీసుల ఆధ్వర్యం లో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత లో జాతీయ భావాలు, దేశ భక్తి నీ పెంపొందించేందుకు జిల్లా పోలీసు శాఖ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు బలమైన స్ఫూర్తినిచ్చారన్నారు. ఆయన ఆలోచనలతోనే దేశ సమగ్రత సాధ్యమైందన్నారు. పటేల్ ఇచ్చిన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉన్నత లక్ష్యాలను సాధించి పటేల్ ఆశయాలను సాధించాలన్నారు. రన్ ఫర్ యూనిట్ ర్యాలీకి యువకులు, విద్యార్థులు భారీగా ర్యాలీ లో పాల్గొన్నారు. ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ అనే నినాదాలతో పట్టణం మారు మోగింది. విద్యార్థులు "జై హింద్", "వందే మాతరం" నినాదాలతో పటేల్ స్ఫూర్తికి అడ్డంపడ్డారు ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో







సూర్యనారాయణ, పట్టణ సీఐ శివశంకర్, ఎంఈఓ సలీం షరీఫ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎస్సైలు హనుమాన్ నాయక్, పులి వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పట్టణంలోని వివిధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేలుఇవ్వాలి




**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** తుపాను, అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 30 వేలు నష్టపరిహారం ఇవ్వాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం చిల్పకుంట్లలో వరి పంటలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. తడిసిన పంటలను మద్దతు ధరలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, వెంటనే సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు.జిల్లాలో విపరీతమైన వర్షాలు కురవడం వలన అనేక పంటలు ధ్వంసం అయ్యాయన్నారు. పత్తి,వరి మొలకలు వస్తున్నాయన్నారు. తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి చేలు కనీసం చేయి పెట్టడానికి వీలు లేకుండా తడిసి మొలకలు వచ్చి నల్లబారుతుందన్నారు. పత్తి కాయలు తడిసి మురిగిపోతున్నాయన్నారు.వరి పంట తీవ్రంగా ధ్వంసం అయిందన్నారు. అధిక వర్షాల వలన నీరు నిలిచి నీరుచిచ్చుపడి,ఊటబెట్టి చచ్చిపోతున్నాయన్నారు. గాలివానకు అనేక గ్రామాలలో పంట నేలమట్టం అయిందన్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, వ్యవసాయ శాఖ వారు, ఉద్యానవన శాఖ వారు అప్రమత్తమై వెంటనే పంట నష్ట సర్వేలను నిర్వహించాలన్నారు. నష్టపోయిన రైతాంగాన్ని పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. తడిసిన పత్తి,వరి ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరలకు కొనుగోలు చేయాలన్నారు. అన్ని మండలాలలో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు భధు,డి.మల్లయ్య, ముండ్ల మల్లయ్య,పులుసు రాములు, జటంగి సైదులు, ఉప్పుల మహేష్, కూసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పట్టణాభివృద్ధిలో భాగస్తులు కావాలి

### మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి

**చౌటుప్పల్.అక్టోబర్ 31. క్రైమ్ మిర్రర్ :** పి.ఎం.ఏ.వై 2.0 ప్రారంభించి విజయవంతంగా సంవత్సరము పూర్తి చేసుకున్నందున సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ వారి సెప్టెంబర్ -అక్టోబర్ హౌసింగ్ మంత్స్ గా ప్రకటించి పిఎంఏవై 2.0 యొక్క ఉద్దేశమని మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి అన్నారు.లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళడం,ఈ పథకం పై అవగాహన కల్పించవలసినదిగా ప్రతి ఒకరు ఇంటిని కలిగి ఉండి, పట్టణ అభివృద్ధి లో భాగస్తులు కావాలని తెలిపారు. వార్డుల వారిగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు . పిఎంఏవై 2.%వా %లోనే భాగంగా అంగీకార్ - 2025దద్వారా ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్నారు పీఎం సూర్యాఘర్ యోజన కు అర్హులు అవుతారని తెలియచేసినారు.పిఎం ఏవై ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే బ్యాంక్ ఋణాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, రెవెన్యూ అధికారీ శ్రీధర్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ దీప ,టీఎంసీ కవిత, ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొనారు.



# బిజెపి కార్యకర్త సూదుల రామస్వామి మృతి బాధాకరం

**కార్యకర్త మృతుని కుటుంబానికి 5000 రూ ఆర్థిక సహాయం.**

**బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్**

**అనంతగిరి : అక్టోబర్ 31 ( క్రైమ్ మిర్రర్ ):** బిజెపి పార్టీ కార్యకర్త మృతి బాధాకరమని శుక్రవారం అనంతగిరి మండల పరిధిలోని వెంకట్రామపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సూదుల రామస్వామి అకాల మరణంపై పార్టీ నాయకులు కుటుంబానికి పరామర్శించి ఈ సందర్భంగా కార్యకర్త మృతుడు రామస్వామి పార్టీకి చేసిన సేవలను గుర్తించి బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ ఆదేశానుసారం మృతుని కుటుంబానికి ఆర్థికంగా 5000, రూపాయలను అంజి యాదవ్ సోదరుడు బిజెపి పార్టీ నాయకులు వెంకటేష్ బాబు చేతుల మీదగా నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మృతుడు రామస్వామి కుటుంబానికి అన్ని విధాలుగా బిజెపి పార్టీ తరపున రాష్ట్ర నాయకులు అంజి యాదవ్ ఆ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, జిల్లా నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, కట్టుకోజు నాగేంద్ర చారి, నాయకులు సుంకర లింగారెడ్డి, పోతునూరు లింగయ్య, కంటూ వీరబాబు, బిజీగా రాంబాబు, సూదుల కరుణాకర్, కొరివి వీరబాబు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జన్మదినోత్సవ వేడుకలు

- **విద్యార్థుల నృత్య ప్రదర్శన చూపర్లను ఆకట్టుకున్నాయి**
- **జాతీయస్థాయి వేడుకలలో పాల్గొనడం మాపాఠశాలకు గర్వకారణం**
- **నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31(క్రైమ్ మిర్రర్) :** రాష్ట్రపతి భవన్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ విద్యార్థులు పాల్గొని "ఐక్యతలో వైవిధ్యం" అనే అంశంపై అద్భుతమైన నృత్య ప్రదర్శన చేసి అందరి హృదయాలను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా జయప్రకాశ్ నారాయణ హాజరై, తన స్ఫూర్తిదాయక ప్రసంగంతో విద్యార్థులను ప్రేరేపించారు. అలాగే రాష్ట్రపతి నిలయం మేనేజర్ డాక్టర్ రజినీ ప్రియ హాజరై, పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల ప్రతిభను అభినందించారు. నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఇలాంటి జాతీయ స్థాయి వేడుకల్లో మా విద్యార్థులు పాల్గొనడం మా పాఠశాలకు గర్వకారణం" అని తెలిపారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ స్ఫూర్తితో, ఈ కార్యక్రమం దేశభక్తి, ఐక్యతా వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.







# పటేల్ దేశ సంస్కృతికి చేసిన సేవలు మరువలేనివి: సీఐ శశిధర్ రెడ్డి

**మందమర్రి టౌన్ అక్టోబర్ 31 క్రై మిర్రర్:** భారత తొలి ఉప ప్రధాని, హోం మంత్రి, 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ సమైక్యతకు పటేల్ అందించిన మహత్తర సేవలను కొనియాడారు. దీనికి ముఖ్య అతిథులుగా మందమర్రి సింగరేణి ఏరియా జీఎం రాధాకృష్ణ, తహసీల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు హాజరయ్యారు. సింగరేణి మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, భారత దేశాన్ని ఏకతాటిపై నిలిపిన ఘనత పూర్తిగా సర్దార్ వల్లభాయ్ పటేల్‌దేనని ఉద్ఘాటించారు. దేశంలోని వందలాది స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, పటేల్ దేశ సమైక్యతకు చేసిన కృషి, ఆయన నిస్వార్థ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ ప్రగతి కోసం పాటుపడిన ఆయన ఔన్నత్యాన్ని, దృఢ సంకల్పాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, సర్దార్ పటేల్ గొప్పతనాన్ని, ధైర్యాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని తెలిపారు. కుల, మత, వర్గ, లింగ భేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో మెలుగుతూ, జాతీయ సమైక్యతలో క్రియాశీలకంగా భాగస్వామ్యం కావాలని కోరారు. ఉక్కు మనిషి అందించిన ఐక్యతా స్ఫూర్తితో సమాజంలో శాంతి, సహకారం నెలకొల్పేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానం నుండి ప్రారంభమైన 2కే రన్‌ను తహసీల్దార్ సతీష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్‌లో పట్టణ పోలీసులు, విద్యార్థులు, యువతతో పాటు పలు రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు, క్రీడాకారులు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రన్‌లో విజేతలైన అభిరామ్ ప్రథమ, రాజేందర్-పోలీస్ కానిస్టేబుల్ ద్వితీయ,నిరంజన్ తృతీయ బహుమతులను సీఐ, జీఎం, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, ఎస్ఐ రాజశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా, మందమర్రి పట్టణం పేరును రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో నిలిపిన పలువురు క్రీడాకారులను శాలువాతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, పట్టణ యువత, వాకర్స్ క్లబ్ సభ్యులు,పట్టణ వాసులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యం

**బాలా నగర్, అక్టోబర్ 31 (క్రైమ్ మిర్రర్) :** వర్క్ షాప్ కి వెళ్లి వస్తానని చెప్పిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన ప్రకారం.. కోమటి బస్తీ నివసితుడు మినుగా సాయి కుమార్ (49), అనే వ్యక్తి ఈనెల 10వ తేది నుంచి కనిపించకుండా పోయాడని ఆయన కుమారుడు సంపత్ కుమార్ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రతిరోజు మాదిరిగానే 10వ తేదీన వర్కుషాప్ కు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన సాయి కుమార్ తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆయన కోసం చుట్టుపక్కల బంధువుల దగ్గర ఎంతగానో వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు తన తండ్రి ఆచూకీ కనుక్కోవాలని కోరుతూ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంపత్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ నర్సింహా రాజు తెలిపారు.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం

- **కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం**
- **బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

**బాలానగర్, అక్టోబర్ 31 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం అని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ముస్లిం సోదరుల పుణ్య ప్రార్థనల సందర్భంగా, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ నాయకులు, సిద్దిపేట మునిసిపల్ చైర్మన్ రాజా నర్సు వారి పరిశీకుల బృందం, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభాత్ నగర్ మస్జిద్‌ల వద్ద, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హిందూ, ముస్లిం తేడాలేమీ లేకుండా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అలాగే స్థానిక ముస్లిం మతపెద్దలు, ప్రజలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధించిందని, రాబోయే ఉపఎన్నికలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మడత్తు ఇస్తామని తెలిపారు.



# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**మందమర్రి టౌన్ అక్టోబర్ 31 క్రైమ్ మిర్రర్:** భారత ప్రథమ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను మందమర్రి సీఎం కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ ఇన్ రాధాకృష్ణ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ ఐక్యత దినోత్సవంను, భారత ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున జరుపుకోవాలని భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. భిన్నత్వం లో ఏకత్వం స్ఫూర్తిని పెంచడం ఈ వేడుకల ముఖ్య ఉద్దేశం అని, స్వాతంత్ర్యం తర్వాత దాదాపు 560 కి పైగా చిన్న రాజ్యాలను భారతదేశంలో విలీనం చేసి, దేశాన్ని ఏకం చేయడంలో పటేల్ కీలకపాత్ర పోషించారని సూచించారు. జాతీయ ఐక్యత దినోత్సవం ప్రతిజ్ఞ కార్యాలయ ఉద్యోగులందరూ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య,ఏ.ఐ.టి.యు.సి మందమర్రి ఏరియ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్,పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్. కార్యాలయ సీనియర్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటి కాలువలో చెత్తను తొలగించాలి

**మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి**




**చౌటుప్పల్.అక్టోబర్ 31. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రం 13వ వార్డు జయభూమి వెంచర్ నందు ప్రవహిస్తున్న వరద నీటి ప్రవాహాన్ని మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి శుక్రవారం పరిశీలించారు. వరద నీటితో కాలనీ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వరద నీటి కాలువలో చెత్తను తొలగించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.

# ఇందిరగాంధీకి నివాళులు

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** భారతదేశపు మొట్టమొదటి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటీ నారాయణ,మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూడిద లింగయ్య యాదవ్, లు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇందిరగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు,పాలకూరి యాదయ్య,పందుల భాస్కర్, ఎండి అన్వర్, జంగిలి నాగరాజు,నక్క వెంకన్న పాల్గొన్నారు.



# హరీష్ రావుకు పరామర్శ..



**కేశంపేట,( క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేతలు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసానికి చేరుకొని ఆయన తండ్రి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట్ జగన్ రెడ్డి, కుమార్ గౌడ్, యాదయ్యగౌడ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణానికి చర్యలు



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రం నుండి ఎడవల్లి గ్రామానికి వెళ్ళె ఉన్న కల్వర్టును శుక్రవారం ఎంపిడిఓ పి.సునీత, పంచాయతీ రాజ్ అధికారులు పరిశీలించారు. చౌడు చెరువు సమీపంలోని రైతుల భూములలో సాగుచేసిన వరి పంట తుఫాను ప్రభావంతో మునిగిపోవడంతో పంటలను కాపాడడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశించారు . దీనితో మండల అధికారులు కల్వర్టు ను పెద్దగా నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అనంతరం నిర్మాణ దశ లో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ను తనిఖీ చేశారు, ఈ కార్యక్రమం లో పంచాయతీ రాజ్ డీఈ మాదవి, లింగ్యనాయక్,ఏఈ కళ్యాణ్ పాల్గొన్నారు .

# ధర్మ యుద్ధ సభ కరపత్రాలు విడుదల



**చండూరు, క్రైమ్ మిర్రర్:** బిసి, ఎస్సి, ఎస్టి, రైట్స్ %డ%రాజ్యాధికార జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 9న నల్గొండ జిల్లా కేంద్రంలో జరుగు ధర్మ యుద్ధ సభ కరపత్రాన్ని చండూరు మండల కేంద్రంలో జెఎసి మండల నాయకులు శంకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ రాఘవేంద్ర యాదవ్ మాట్లాడుతూ నేడు తెలంగాణలో 90% ప్రజలైన బీసీ, ఎస్సీ,ఎస్టీ ప్రజలకు విద్య లేదు, ఉపాధి లేదు, భూమి లేదు, వైద్యం లేదు, రాజ్యం లేదు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం, సామాజిక న్యాయం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైట్స్అండ్ రాజ్యాధికార జేఏసీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో జరుగు ధర్మ యుద్ధ సభకు విద్యావంతులు, మేధావులు, అగ్రవర్ణ ప్రజాస్వామ్య ప్రేమికులు, ప్రజలు స్వశక్తి స్వధర్మంతో పాల్గొని ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు రాంబాబు, శీను, లింగయ్యను, చండూరు మండల అధ్యక్షులు శంకర్, శ్రీశైలం, రాజేష్ , సుమన్ , వెంకటేష్ , శంకర్ , రాజ్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపించిన గొప్ప యోధురాలు ఇందిరాగాంధీ

**మందమర్రి టౌన్ అక్టోబర్ 31 క్రైమ్ మిర్రర్:** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ 41 వ వర్ధంతిని కార్మిక మైనింగ్ శాఖ మంత్రివర్యులు, చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణం బి– 1 క్యాంప్ కార్యాలయం వద్ద ఇందిరా గాంధీ చిత్రపటానికి యూత్ కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, ముడారపు శేఖర్ లు మాట్లాడుతూ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అవడం దేశ మహిళలకి ఎంతో ఆదర్శమని ఆ కాలంలో ఇందిరా గాంధీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపించి విప్లవాత్మకమైన సంస్కరణలతో దేశాన్ని ముందుకు నడిపించిన గొప్ప యోధురాలనీ తెలిపారు. ఇందిరగాంధీ మన తెలంగాణ ప్రాంతం నుంచి మెదక్ ఎంపీగా ప్రాతినిథ్యం వహించడం పట్ల తెలంగాణ వాసుగా మేము గర్విస్తున్నామనారు. అలాగే ఇందిరా గాంధీ సేవలను గుర్తించి ఆ రోజుల్లోనే భారతరత్న ఇవ్వడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. దాదాపు 43 రోజులు పాదయాత్ర నిర్వహించి గరీబ్ హటావో అనే నినాదం ప్రజల్లో స్ఫూర్తిని నింపిన గొప్ప మహిళ, ఇప్పటికీ వారి స్ఫూర్తితోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నో పథకాలు అమలు చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పట్ల ఎన్నో అభివృద్ధి పథకాలు పెట్టి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి అభివృద్ధి చేస్తుందనితెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జావిద్ ఖాన్,రహీం,ఒజ్జ గణేష్,చిలుముల మహేష్,రేగుంట కిరణ్, మెర్గు సతీష్,ధనుక్ అజయ్,యాసిన్, చింటూ,అష్రఫ్,ప్రవీణ్, సోహల్,సమీర్,శ్రీనివాస్,రాజు తదితరులుపాల్గొన్నారు.





## ఇందిరా గాంధీకి ఘన నివాళి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ పార్టీ చండూరు పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండూరు మండలం బంగారుగడ్డ చౌరస్తాలోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి సంస్కరణలు వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారి యొక్క దారిలో నడవాలని సూచించారు.కార్యక్రమంలో చండూరు మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్ పర్సన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, గండూరి జనార్ధన్, కల్లెట్ల మారయ్య,దోటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నేత దారుణ హత్య

**మాజీ ఎంపీ నామ ఖండన**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు హత్యకు గురికావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రశాంతంగా ఉంటున్న ఖమ్మం లో హత్య రాజకీయాలు సరికావు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజం కాని, వాటిని హింసతో ఎదుర్కోవడం ప్రమాదకరం అని నామ పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన దోషులను త్వరితగతిన పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటువంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. రామారావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ జైలు శిక్ష

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో ఎస్సై మాధవరెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా శుక్రవారం వారిని జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ కావ్య ముందు హాజరుపరిచామని అన్నారు. విచారణ చేసిన న్యాయమూర్తి ఇద్దరు వ్యక్తులలో ఒకరికి 2 రోజుల జైలు శిక్షతో పాటు రూ.100 జరిమానా విధించారని, మరో వ్యక్తికి ఒకరోజు జైలు శిక్షతో పాటు రూ.600 జరిమానా విధించారని తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఎస్సై హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు రైతు సేవా సహకార సంఘం ఆద్వర్యంలో కస్తాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో శ్రీదేవి, రైతు సేవా సహకార సంఘం అధ్యక్షురాలు డి.సి.సి.బి డైరెక్టర్ శ్రీమతి కోడి సుష్మా వెంకన్న శుక్రవారం ప్రారంభించారు. రైతులు తమ యొక్క వడ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ – ఏ కు 2389/– మరియు గ్రేడ్ – బి కు 2369/– రూపాయలు ,కావున మండల కేంద్రం లోని రైతులు తమ వడ్లను దళారులకు అమ్మి మోసపోవద్దు.ప్రభ్యుత్వం తెలిపిన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధర పొందగలరని తెలిపారు.అలానే రైతులు వడ్లను కేంద్రానికి తీసుకవచ్చేటప్పుడు రైతు ఆధార్ కార్డు,బ్యాంక్ పాసు పుస్తకం,భూమి పాసుపుస్తకాలు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. తేమ 17% లోపు ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు .అలాగే రైతులు తమ ఆధార్ కార్డు కి ఫోన్ నెంబర్ తప్పకుండా లింక్ చేసుకొని ఉండాలి . అదే విందంగా రైతులు తమ పంట నమోదు వరి అని ఉన్నదో లేదో అని తమ ఏఈఓ దగ్గర సరిచూసుకోవలన్నారు. .ఇట్టి అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోగలరని



రైతులకు సూచించారు .ఇట్టి కార్యక్రమములో ఎంపీడీవో యాదగిరి, ఎమ్మార్వో చంద్రశేఖర్,ఏవో చంద్రిక , ఏఈవో భార్గవి సంఘ డైరెక్టర్లు కట్ట భిక్షం,బోడ ఆంజనేయులు,డోలె నర్సాజీ,అచ్చిన శ్రీనివాసులు,చెరుపల్లి ఆంజనేయులు,సంఘ సెక్రటరీ పాల్వాయి అమరేందర్ రెడ్డి, సిబ్బంది రైతులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చిన ఇందిరాగాంధీ

**-మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** గరిబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రానగర్ కమాన్ వద్ద దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయిన నాటికి దేశంలో ఆర్థిక మాంద్యం, పారిశ్రామిక ఉత్పత్తుల పతనం, ఎగుమతులు తగ్గడం, ఆహారధాన్యాల సంక్షోభం ఏర్పడ్డాయి. అయినా యుద్ధ ప్రాతిపదికన ఆహార ధాన్యాలు సేకరించి, ప్రజలకు పంచి, వారి ప్రాణాలు కాపాడిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఇందిరాగాంధీ ధైర్యంతో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన



ఇందిరాగాంధీ చిరస్మరణీయురాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోరటీ శ్రీను, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, మాజీ వార్డ మెంబర్ ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జమ్ముల శ్రీకాంత్, నాయకులు సంతు యాదవ్, సైదుల్ యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, తోటపల్లి అనిల్ కుమార్, రెహానా బేగం,సూరి,శ్రీకాంత్, పర్శరాములు తదితరులు ఉన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** నవంబర్ 7న జరిగే పెన్షనర్ల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. రిటైర్డ్ ఉద్యోగులకు పిలుపు. మిత్రులారా రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు పెన్షనర్లకు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత 19 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులను హార్దిక ఇబ్బందులకు గురి చేస్తున్నదని దీనివలన కొందరు పెన్షనర్లు ఆందోళనతో తనువులు చాలిస్తున్నారని అయినా ప్రభుత్వములో చలనం లేకపోవడంతో ఈ నెల ఏడున హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద పెన్షనర్ల నిరసన ధర్నాను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ప్రతి నెల 700 కోట్లు విడుదల చేయాలని రిటైర్డ్ ఉద్యోగులకు అందరికీ ఆరోగ్య కార్డులను అన్ని ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పే రివిజన్ కమిటీ రిపోర్టును వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈనెల 7న హైదరాబాదులో పెద్ద ఎత్తున జరిగే పెన్షనర్ల ఆందోళన కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులకు ఏమైనా ఇబ్బందులు జరిగితే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులంతా ఈ ఆందోళన కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లోని ఐదు డిఏలను మరియు బకాయిలను వెంటనే విడుదల చేయుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు ఉపాధ్యక్షులు ఉపేందర్ రావ్ జనార్ధన్ దుర్గాదేవి పూర్ణచందర్రావు సాంబశివరావు రఘుపతి రెడ్డి రాజారావు సెల్ది బాబురావు కృష్ణమూర్తి సత్యనారాయణ తదితరులు హాజరైనారు.